
# దేవుడి దయ

గీత



పెళ్ళి చూపులకు కావలసిన ఏర్పాట్లన్నీ చకచకా జరిగిపోతున్నాయి—. రేఖయింకా కాలేజీనుంచి రాలేదు. అసలు వస్తుందో రాదేనని భయంగా వుంది వాళ్ళమ్మకి—.

'నేను చూసిన సంబంధం ఎందుకు చేసుకోదో నేనూ చూస్తాను! అది మొండి అయితే..నేను జగమొండిని' అన్నాడు వాళ్ళనాన్నగారు—.

'నేను మనసారా ప్రేమించిన అబ్బాయిని పెళ్ళిచేసుకొనే స్వేచ్ఛకూడా లేకపోతే.. నేను ఛస్తాను కానీ...నాన్నగారు చూస్తున్న సంబంధం నేను చేసుకోను...' అని తల్లికి ఖచ్చితంగా చెప్పేసింది రేఖ—

ఈ యిద్దరు మొండివాళ్ళమధ్య... ఎటూ చెప్పలేక..సతమతమవుతోంది రేఖతల్లి.

ఇంకపెళ్ళివారు పది నిమిషాల్లో వస్తారు అనగానే గబగబా వచ్చింది రేఖ—

రేఖనిచూశాకా...గుండెవేగం తగ్గింది రేఖతల్లికి—

రేఖ కాలేజీనుంచి వస్తూనే పుస్తకాలు విసిరికొట్టింది—

'అమ్మా..అమ్మా..' అంటూ తల్లిని పిలిచింది—

క్షణం...ఒక గండంగా గడుపుతున్న తల్లి..కూతురు కేకలకు కంగారుగా లోపల్నించి పరిగెత్తుకు వచ్చింది—

'ఏమ్మా! ఏమయింది?' అడిగిందితల్లి.

'ఏంలేదు! నాన్నచూసిన సంబంధం నేను చేసు కుంటున్నా! నాన్నకి చెప్పు....' అందిరేఖ—

'నాన్న ఇంట్లోనేవున్నారు! శుభలేఖలు సెలక్టుచేస్తు న్నారు! నువ్వేవెళ్ళిచెప్పిరా..' అందితల్లి..సంతోషాన్ని పట్టలేక..

'నేవిన్నానులేవే! నా కూతురు నాకూతురే!' అన్నాడు తండ్రి శుభలేఖలు కొన్ని..కూతురు చేతికియిస్తూ—

'ఇదేంమాయో!..అంతా ఏడుకొండల వాడిదయ!.. పెళ్ళి అవగానే పసుపు బట్టలతో దర్శనం చేయిస్తాను అని మొక్కుకున్నాను...' అంటూ..పూజగదిలోకి పరిగె త్తింది తల్లి...

* * *

'రా...అమ్మారా! త్వరగా ముస్తాబు అవుదువుగా ని..రా!' అంటూ రేఖని లోపలికి తీసుకువెళ్ళింది తల్లి—

'నా కూతురుమీద నాకు నమ్మకంవుంది! కరెక్టుగా టైంకి వచ్చేసిందిచూశావా?' అంటూ తల్లిచెవిలో..గు ణిశాడు తండ్రి—

రేఖ...ప్రేమా గీమా అనకుండా..గబగబా ముస్తాబు అయి.....పెళ్ళిచూపులకువచ్చి..సోఫాలో కూర్చుంది—

పెళ్ళికొడుకుతరవు వారు...పెళ్ళికొడుకు అడిగిన దానికి 'ఊఁ..ఆఁ..'అని తప్ప..మరేమాట సమాధానం చెప్పలేదు!

'ఇంత డబ్బు..కాలేజీ చదువుపుండికూడా...పిల్ల ఎంత వినయంగావుందీ!' అంటూ పొంగిపోయారు పెళ్ళివారు—

'కట్నకానుకలగురించి చర్చించేవనిలేదు. పిల్ల మాకు నచ్చింది! ముహూర్తాలు ఎప్పుడు పెట్టు కుందామో చెప్పండి!' అన్నారు వాళ్ళు...

తండ్రి వెంటనే పంతులుగారిని ముహూర్తాలు పెట్టమని...పెళ్ళి చూపుల్లోనే ముహూర్తాలు ఖాయంచే సుకుందామని అన్నాడు.

రేఖతల్లి గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. గబగబా కూతురుదగ్గరకువచ్చి-'ఏమే...విన్నావా! వాళ్ళు ముహూర్తాలు పెట్టేస్తున్నారు!' అన్నది—

'పెట్టుకోనీ!' అందిరేఖ

'నువ్వు పెళ్ళి కొడుకుని చూశావా?' అడిగిందితల్లి.

'నాకేం అవసరం! అసలు...ఎవరి ముఖాలు చూడ లేదు! నేను...రాజాని ప్రేమించాను! రాజానే చేసు కుంటాను!' అని చెప్పిందిరేఖ—


'ఆ మాట నాతో చెప్పేబదులు....ఆయనకి చెప్పు! ఆయనక్కడ ముహూర్తాలుకూడాపెట్టేస్తున్నారు..'అంది తల్లి—

'అబ్బాయి నచ్చాడా అని ఆయన అడగకుండా నేనెందుకు చెప్తాను?' అందిరేఖ—

తల్లిగుండెల్లో రాయిపడింది-భర్తని పిలిచి- 'అమ్మా యినేమాట అడగకపోయారా?' అని నసిగింది.

'దాన్నేమిటి అడిగేది? దాని అభిరుచి...యిష్టా యిష్టాలు నాకు బాగా తెలును!' అన్నాడు తండ్రి.

'భగవంతుడా! ఈ మొండివాళ్ళతో ఛస్తున్నాను.



## మోడలింగ్‌లో యువకెరటం

# నూతన్‌శాస్త్రి



మోడలింగ్ పేరుచెబితే మెహర్‌జేసియా, రాధాసేర్, మాయాఅలగ్, విన్నీసింగ్, మాళవికా తివారీ, నూతన్‌శాస్త్రి, అర్చనాజోగ్లేకర్ మరెందరి పేర్లో తళుక్కున గుర్తుకువస్తాయి. మోడలింగ్‌లో వీరిలో ఎవరి ప్రత్యేకత వారిది. మోడలింగ్ ప్రపంచంలో యువకెరటం అయిన నూతన్‌శాస్త్రి ఆ రంగంలోకి ఎలా ప్రవేశించిందో, ఆమె అభిరుచులు,ఆశయాలు, ఏమిటో ఆమె మాటలలోనే తెలుసుకుందాం.

"మనదేశంలో ప్రముఖ అడ్వర్‌టైజింగ్‌ఏజన్సీ ఓ.బి.యం. (ఇప్పుడు ఓ.యం.) మోడల్స్ కావాలని ప్రకటించినప్పుడు నేను అప్లైచేశాను. ఇంటర్వ్యూకి ఇరవైమంది అమ్మాయిలను పిలిచారు. కాడ్‌బరీస్ వారి 5-స్టార్ చాక్‌లెట్ వీడియోఫిలిమ్‌కోసం మమ్మల్ని రమ్మన్నారు. నా ఆనందమంతా కెమేరా ముందుకు వచ్చేసరికి భయంగా మారిపోయింది. కెమేరా టెస్ట్‌కి వుండకుండా వెళ్ళిపోదామనుకున్నాను. అయితే ఓ.బి.యమ్ సంస్థ ఆర్ట్‌డైరెక్టర్ డిసౌజా ధైర్యంచెప్పారు. వీడియోటెస్ట్ అయింది. మనని సెలక్ట్‌చేయరు, వెళ్ళిపోదామనుకుంటున్న సమయంలో రిజల్ట్స్ ప్రకటించారు.

ఆశ్చర్యం! నన్నే సెలక్ట్‌చేశారు! ఆ విధంగా మోడలింగ్‌లో అడుగుపెట్టాను. అప్పటినుంచీ యించుమించు మోడలింగ్‌లోనే స్థిరపడిపోయాను.

మాది మధ్యతరగతి కుటుంబం. బొంబాయిలో పుట్టి పెరిగాను.

కాడ్‌బరీస్ ఫైవ్‌స్టార్ తర్వాత ఎల్సార్‌ఫాబ్రిక్స్, తాజ్ టీబాగ్స్, ఎస్క్వయిర్ సిగరెట్లు, సిరలాక్, డాబర్ హెయిర్‌ఆయిల్, అంబర్‌బిస్కట్లు మొదలైన 'ప్రొడక్ట్స్'కి మోడల్‌గా పనిచేశాను.

నేను గత మూడుసంవత్సరాలుగా మోడలింగ్ చేస్తున్నాను. అయితే వచ్చిన ప్రతి అవకాశాన్నీ అంగీకరించను. నా శరీరాన్ని బహిరంగపరచేవిధంగా మోడలింగ్ చేయడం నాకు యిష్టంలేదు. ఏ నిర్ణయమైనా నేనే తీసుకుంటాను. ఈ విషయంలో ఎవరి ఒత్తిడికీ తలవంచను.

ప్రతి మోడల్ శరీరాకృతిని కాపాడుకోవాలి. అందుకు ఆహారవిషయంలో కొన్ని నియమాలు పెట్టుకున్నాను. శీతాకాలంలో 'విటమిన్ ఇ' నూనెతో మసాజ్ చేయించుకుంటాను. నీళ్ళు ఎక్కువ త్రాగుతాను. ముఖం తరచు శుభ్రం చేసుకుంటూ వుంటాను. రాత్రి పడుకోబోయేముందు మేకప్ పూర్తిగా తీసేస్తాను.

తీరికవేళలలో పుస్తకాలు చదువుతూ వుంటాను. సిడ్నీషెల్డన్, జెఫ్రీఆర్చర్ పుస్తకాలంటే నాకు యిష్టం. భారతీయ చరిత్రకు సంబంధించిన గ్రంథాలు కూడా చదువుతూ వుంటాను. సంగీతం విని ఆనందిస్తూ వుంటాను.

మగవారిమీద నాకు ప్రత్యేకంగా పనికట్టుకుని చెప్పడానికి ఏ అభిప్రాయమూ లేదు.. నాకు చాలామంది బాయ్‌ఫ్రెండ్స్ వున్నారు. అయితే నా హద్దులు నాకు తెలుసు.

మోడల్‌గా పైకిరావాలంటే ఏంకావాలి, అని చాలామంది అడుగుతూవుంటారు. ముందుగా చక్కని ఫొటోజెనిక్ ఫేస్ వుండాలి. లేదా చూడగానే బాగుందనిపించాలి. అలాఅయితే మోడల్‌గా పైకి రావచ్చు. కానీ ఒకటి గుర్తుంచుకోవాలి మోడలింగ్ భద్రతలేని వృత్తి అని.

నాకు సినిమాలలో నటించడానికీ అవకాశాలువచ్చాయి. కాని సినిమాలలో నటించాలనే కోరిక నాకులేదు.

మోడలింగ్‌లో యింకొక సంవత్సరం వుంటానేమో. ఆ తర్వాత వ్యాపారరంగంలోకి అడుగుపెట్టాలనే ఆలోచనవుంది."

— సేకరణ: లలితాకృష్ణ

---

ఈ ఇంటీ పరువూ నువ్వే కాపాడాలి!' అంటూ...దేవుడికి దండంపెట్టింది రేఖతల్లి.

ముహూర్తాలు పెట్టడం అయింది. వచ్చేనెలాఖరున గురువారంరాత్రి ముహూర్తం అన్ని విధాలా బాగుందని అనుకున్నారు—

ఉభయులూ తాంబూలాలు తీసుకున్నారు. పెళ్ళివారు వెళ్ళిపోయారు—

'ఏమే రేఖా! ఇక....నాన్నయిష్టమే నీయిష్టం!' అనిచెప్పి...యాపిల్ పళ్ళూ...ముహూర్తాలు రాసుకున్న పసుపు కాగితం చేతిలో పెట్టింది రేఖతల్లి—

'నేను మాత్రం ఈపెళ్ళి చేసుకోను! నేను రాజాని ప్రేమించాను! రాజాని రిజస్టర్ మారేజీ చేసుకుంటాను...' అని చెప్పిందిరేఖ—

'అరవకేతల్లీ! ఈ మాటవిన్నారంటే మీ నాన్నకి...మళ్ళీ గుండెపోటు వస్తుంది...' అంటూ కూతురు నోరునొక్కిందితల్లి.

* * *

'రాజాఅంటే నేనేసార్! మీకేం వివరాలు కావాలో అడగండి! చెప్తాను..'

'నువ్వు...మా అమ్మాయి...'

'అవునండీ! మనసారా ప్రేమించుకున్నాం! మీరేమో...మా ప్రేమని అర్థం చేసుకోకుండా రేఖకి పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు!'

'అవునుబాబు! రేఖ నిన్ను ప్రేమించదనే సంగతి మొన్ననే తెలిసింది! అందుకేవచ్చాను...'

'సార్! నేనూ, రేఖా మనసారా ప్రేమించుకున్నాం! మా బంధాన్ని ఎవరూ విడదీయలేరు! అటున్న సూర్యుడు ఇటు పొడిచినాసరే...మాపెళ్ళి ఖాయంగా జరుగుతుంది!'

'సంతోషంబాబు! ఇంత ధైర్యంగా ఈమాట ఎవరు చెప్తారా అని..వెయ్యికళ్ళతో ఎదురుచూస్తున్నానుబాబు!...'

'అదేమిటిసార్...రేఖ అలా చెప్పింది!'

'రేఖ పిచ్చిదిబాబూ! దానికేమీ తెలీదు! అది నా స్వంత కూతురుకాదు! కాకపోయినా..కన్నబిడ్డకంటే ఎక్కువగా పెంచి పెద్దచేశాను! కట్నకానుకలు అడగని ఓ అయ్యచేతిలో ఆ పిల్లని పెట్టాలన్నదే నాకల! ఆకల నిజమయ్యేరోజు యివాళ వచ్చింది! కట్నకానుకలులేకుండా నువ్వు దొరికావు!'

'మరిరేఖకి ఆస్తి...'

'దానికి ఆస్తి ఎక్కడిది బాబు! వున్న ఆస్తి అంతా..మా ఆవిడది! మిగతా పిల్లలు వుండగా...ఆ ఆస్తి రేఖకి ఆగయ్యాళిది ఇస్తుందా?...'

'ఇదంతా రేఖ నాతో చెప్పలేదు!....'

'రేఖకిమాత్రం ఏం తెలుసుబాబూ! పిచ్చిపిల్ల! దాని అదృష్టవశాత్తూ..నువ్వు దొరికావు! నువ్వు ఎలాగయినా ఓ ఉద్యోగం చూసుకొని...ఆ పిచ్చిపిల్లకి ఏలోటూరాకుండా చూసుకోబాబు!'

'అలాగేసార్!'

'బాబూ! నువ్వు ఆలస్యంచెయ్యకు! అమ్మాయిని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని తీసుకు వెళ్ళిపో!'

'అలాగే సార్....'

'ఈ అయిదు వందలూ వుంచుకో!...పెంచిన తండ్రిగా రేఖకి ఇంతకంటే ఏమీ యివ్వలేను!...నువ్వు పెళ్ళి ఖర్చులుఅనుకో! కట్నం అనుకో! నీయిష్టం! ఇంత ఆస్తి వున్నా....ఈ అయిదువంద లూ బయట ఆఫీసుల్లో అప్పుచేసియిస్తున్న దౌర్భాగ్యుణ్నినేను! నన్ను క్షమించుబాబూ! రేఖకి ఇవేమీ చెప్పకు! బాధపడుతుంది!!'

'అలాగేసార్...'

* * *

రేఖ కాలేజీనుంచివస్తూనే చేతిలోవున్న పుస్తకాలు విసరికొట్టింది—

'అమ్మా! అమ్మా!' అంటూ తల్లిని పిలిచింది. క్షణంక్షణం ఒక గండంగా గడుపుతున్న తల్లి కూతురు కేకలకు కంగారుగా లోపల్నుంచి పరిగెత్తికు వచ్చింది—

'ఏమ్మా..ఏమయింది?' అని అడిగింది.

'ఏంలేదమ్మా! నాన్నచూసిన సంబంధం నేను ఒప్పుకుంటున్నానమ్మా! నాన్నకి చెప్పు!' అందిరేఖ—

'నాన్న ఇంట్లోనే వున్నారు! శుభలేఖలు సెలక్టుచేస్తున్నారు. నువ్వేవెళ్ళి చెప్పు..' అందితల్లి.

'ఏమ్మా! రేఖా నువ్వేం చెప్పక్కర్లేదు! నా కూతురు నామాట వినకుండా వుండదని మీ అమ్మతో ఎప్పుడో చెప్పాను! ఇదిగో...ఈ మోడల్స్‌చూసి..శుభలేఖకి ఏది బాగుంటుందో సెలక్టు చెయ్యి' అంటూ కొన్ని మోడల్ శుభలేఖలు కూతురుచేతికి యిచ్చాడు తండ్రి—

'పెళ్ళిఅయ్యాకా పసుపుబట్టలతో ఏడుకొండలవాని దర్శనం చేయిస్తాను అని మొక్కుకున్నాను! అంతా ఆ ఏడు కొండలవాడిదయ! చూశారా...దేవుడిదయ?' అంటూ పూజగదిలోకి వెళ్ళిందిభార్య.

'పిచ్చిదానా...ఆదేవుడు ఇక్కడేవున్నాడు!' అనబోయినభర్త-వెంటనే నాలుక కరుచుకున్నాడు.

'పవిత్రప్రేమఖరీదు అయిదు వందలా? పోతే పోయాయి...అయిదువందలు! ప్రేమగోలలోనుంచి కన్నకూతుర్ని రక్షించగలిగాను! అదే చాలు!!' అనుకుంటూ తనలో తనే నవ్వుకున్నాడు తండ్రి! కాదుకాదు....దేవుడు!